# ప్రసన్న గణపతి క్షేత్రంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు.

## నిత్య అన్న ప్రసాదం ప్రారంభం





**సత్తుపల్లి/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి శివారులో ప్రసన్న గణపతి క్షేత్రంలో 23వ గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. ఆశా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు, రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వినాయకుని వద్ద జరిగే నిత్య అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.సత్తుపల్లి ఏసిపి రఘు సాంస్కృతిక కళావేదికను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, కమల్ పాష తదితరులు పాల్గొన్నారు. గణపతి విగ్రహ దాత నరుకుళ్ళ కృష్ణారావు దంపతులను సత్కరించారు.కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో ట్రస్ట్ కమిటీ సభ్యులు, గణపతి ఉత్సవ నిర్వాహకులు చలసాని సాంబశివరావు, కూసంపుడి శ్రీనివాసరావు , కొత్తూరు ప్రభాకరరావు, గాది రెడ్డి రాంబాబు రెడ్డి , మందపాటి కేశవరెడ్డి, సరస్వతి, క్రాంతి కుమార్, రవి రాజు ,రత్నాచారి తదితరులు , గణపతి మాలధారణ చేసిన భక్తులు ఉన్నారు.

# మైత్రీ గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు.




**వేలేరు/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో మైత్రీ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్కల అశోక్ ఆద్వర్యంలో బుధవారం వినాయకున్ని ట్రాక్టర్లో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్టించి వేదపండితులచే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మైత్రీ గణేష్ ఉత్సవకమిటీ ఉప అధ్యక్షుడు జోగు మురళి, ప్రధానకార్యదర్శి మోతె రవీందర్, అందె ప్రవీణ్ తదితర భక్తులు భక్తి శ్రద్దలతో సాంప్రదాయ పద్ధతులతో మొక్కులు సమర్పించుకున్నారు.

# భారీ వర్షాల వల్ల సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### -ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.




**సత్తుపల్లి/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** భారీ వర్షాల వల్ల సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. భారీ వర్షాల కారణంగా నియోజకవర్గం లో వరద ప్రభావిత ప్రాంతాలలో గురువారం ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ జోరు వాన లో పర్యటించారు. మున్సిపాలిటీలోని వేంసూర్ రోడ్, కాకర్లపల్లి రోడ్డు, సిద్ధారం రోడ్డు, తామర చెరువు ప్రాంతాలను వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. జోరు వానలో సైతం ఆయా వరద ప్రాంతాలను పరిశీలించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. లోతట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులను అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, ప్రభుత్వ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. -వోడితల ప్రణవ్

### వినాయక మండపాల వద్ద విద్యుత్ వైర్లతో జాగ్రత్తగా .



**హుజురాబాద్/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ మేరకు గురువారం ఉదయం 2 పట్టణాల కమిషనర్లు,వివిధ మండలాల అధికారులతో ఫోన్ లో సంభాషించారు.వీలైనంత వరకు వరద నీరు నిలవకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.మరోవైపు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ,రైతులు కరెంట్ పెట్టే సమయంలో చూసుకోవాలని కోరారు.వాతావరణ అధికారుల సూచన మేరకు మరో మూడు రోజులు భారీ వర్షాల నేపధ్యంలో అవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి ఎవరు రాకూడదని కోరారు.లోతట్టు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా తగిన సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని కోరారు.

# నర్సంపేట బ్రాంచ్ లో సంబరాలు నిర్వహిస్తున్న బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది

### బ్యాంక్ ఆఫ్ ఇండియా మొదటి వార్షికోత్సవ వేడుకలు

### కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ మూడు వంశీకృష్ణ



**నర్సంపేట/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం నర్సంపేట బ్రాంచ్ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ మూడు వంశీకృష్ణ కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొదటి సంవత్సరంలోనే 1100 మందికి నూతన ఎకౌంట్లను అందించినట్లు తెలిపారు. నర్సంపేట బ్రాంచ్ లో గోల్డ్ లోన్స్, వెహికల్ లోన్స్, ఎడ్యుకేషనల్ లోన్స్, హోమ్ లోన్స్ కూడా అందించినట్లు తెలిపారు. ఈ రెండవ సంవత్సరంలో కూడా నర్సంపేట బ్రాంచ్ తరపున ఖాతాదారుల సహకారంతో మరిన్ని విజయాలు సాధించి ముందుకు వెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఉమేష్, క్యాషియర్ వినయ్ సాగర్, క్లర్క్ సౌజన్య, గోల్డ్ అప్లేజర్లు బిక్షమాచారి, సందీప్, డీఎస్సీ కేశబోయిన వంశీ, సబ్ స్టాప్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాత్రంతా జోరు వాన..

# పొంగి పొర్లిన వాగులు...





**సత్తుపల్లి/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా పాలేరు, ఖమ్మం ,మధిర ,వైరా, సత్తుపల్లి తో పాటు పలుచోట్ల జోరు వర్షం కురుస్తుంది. బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాలకు జలాశయాలు, చెరువులు నిండి అలుగులు పారుతున్నాయి . ప్రతిరోజు వాతావరణం చల్లగా ఉండటంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు.

### సత్తుపల్లిలో పొంగిపొర్లుతున్న కుంట వాగు

సత్తుపల్లిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కుంట వాగు పొంగిపొర్లింది. అర్బన్ పార్క్ ఎదురుగా ఉన్న రోడ్డు మొత్తం జలమయం కావడంతో జనజీవనం స్తంభించిపోయింది. వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వరద నీరు పోవడానికి సరైన మార్గం లేకపోవడంతో జనావాసాల్లోకి నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### ఖమ్మం సత్తుపల్లి హైవేపై వరదనీరు .

### .రాకపోకలకు కొంత సమయం అంతరాయం

సత్తుపల్లి పట్టణంలో గురువారం కురిసిన కుండపోత వర్షం కారణంగా ఖమ్మం రాజమండ్రి హైవేపై వరద ఉధృతి పెరిగింది .సత్తుపల్లి మండలం కిష్టారం వద్ద రోడ్డుపై రెండు అడుగుల మేర వర్షపు నీరు ప్రవహిస్తుంది. ప్రమాదాల నివారణకు ఆటోలు ద్విచక్ర వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భారీ లారీలు బస్సులు మాత్రం నెమ్మదిగా వెళ్తున్నాయి. సత్తుపల్లి సీఐ, అధికారులు అప్రమత్తమై వాహనదారులు రోడ్డు దాటకుండా పర్యవేక్షించారు. తరువాత జెసిబి ల సహాయంతో రోడ్డుపై వరద నీరు ప్రవాహానికి అడ్డుతోలిగేలా చేయడంతో వాహన రాకపోకలు సాగాయి.

### సత్తుపల్లి - రాజీవ్ నగర్ మధ్య రాకపోకలకు అంతరాయం

సత్తుపల్లి పట్టణం – సిద్దారం రోడ్డు పైన భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీనితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, పలు ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి అధికారులను ఆదేశించారు. రోడ్డుపై వరద ప్రవాహం ఉన్నందున వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మూడు గంటల తర్వాత వరద ప్రవాహం కొంత మేర తగ్గటంతో వాహనాల రాకపాకలు కొనసాగాయి. అదేవిధంగా కాకర్లపల్లి – సత్తుపల్లి మధ్య గాడిదల వాగు పొంగటంతో రహదారిపై అడుగున్నర లోతు వరద ప్రవాహం కొనసాగింది. అయ్యగారి పేట – కాకర్లపల్లి మధ్య రోడ్డుపైన గాడిదల వాగు ఉధృతికి రాకపోకలు మధ్యాహ్నా వరకు నిలిచిపోయాయి. గాడిదల వాగు పొంగడంతో పరిసర ప్రాంతాలలో ఉన్న ఇల్లు, పొలాలు నీటమునిగి చెరువులను తలపించింది.




### ఉధృతంగా ప్రవహిస్తున్న సౌడు వాగు

సత్తుపల్లి మండలం కిష్టారం– యాతాలకుంట రహదారి లో చెరుకుపల్లి వద్ద ఉన్న సౌడువాగు సింగరేణి నుండి వచ్చిన వరదతో రహదారిపై ఉప్పొంగి ప్రవహించింది దీని కారణంగా కిష్టారం– యాతాలకుంట మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. సత్తుపల్లి సిఐ , పోలీస్ సిబ్బంది వాగు ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాగు రెండు వైపులా ట్రాక్టర్లు అడ్డుగా నిలిపి వాహనదారులు వాగు దాటకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. వాగు ప్రవాహం పూర్తిగా తగ్గిన తర్వాత రాకపోకలకు అనుమతి ఇస్తామని తెలియజేశారు. గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సత్తుపల్లి మండలంలోని పలు వాగులు కూడా పొంగి ప్రవహిస్తున్నాయి. అధికారులు ప్రజలను, ప్రయాణికులను వర్షాలు తగ్గిన తర్వాత మాత్రమే ప్రయాణాలు పెట్టుకోవాలని అదేవిధంగా పొంగిపొర్లుతున్న వాగుల వద్దకు, చెరువులవద్దకు వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు.

# మట్టి గణపతులనే పూజించాలి



**రాయపర్తి/ఆగస్టు28(జర్నలిస్ట్ వార్త):** మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిల్లా శివాని రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ టీపీసీసీ కార్యదర్శి, బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి అందిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి మండళ్లకు 9 రోజుల పూజ సామాగ్రి కిట్లు వారు నిర్వాహకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ గణపతి శుభాకాంక్షలు తెలిపారు.బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వాహకులకు పూజ సామాగ్రిని పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు.భక్తిశ్రద్ధలతో నవత్రోత్సవాలు నిర్వహించాలని కోరారు.దేవుడి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని,మట్టి వినాయకుల వాడకానీ పెంచి,పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ తిరుమల మాడభూషణ కృష్ణమాచార్యులు,ఆకుల సురేందర్ రావు,జినుగు సురేందర్ రెడ్డి,మహమ్మద్ నయీమ్, పెండ్లి మహేందర్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, ఉల్లెంగుల నర్సయ్య,మంద యాకూబ్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్, మెరుగు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

